రాత్రయితే వారికి పండగే..!

ప్రమాదకరంగా నిర్మాణ సామగ్రిని తరలిస్తున్న 21 వాహనాలు సీజ్

రూ. ఆరు లక్షల జరిమానా విధించిన ఈవీడీఎం

సిటీబ్యూరో, జనవరి 14 (నమస్తే తెలంగాణ): రాత్రి సమయంలో ప్రమాదకరంగా భవన నిర్మాణ వ్యర్థాలు, నిర్మాణ సామగ్రిని తరలిస్తున్న వాహనాలపై జీహెచ్ఎంసీ ఈవీడీఎం స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఎక్కడపడితే అక్కడ నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాలను వేసి హైదరాబాద్ నగర విశిష్టతకు భంగం కలిగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. ఈ మేరకు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే నిబంధనలకు విరుద్ధంగా, అందులో ప్రమాదకరంగా తరలిస్తున్న 21 వాహనాలను సీజ్ చేసి, రూ. 6 లక్షల మేర జరిమానా విధించారు. నిర్మాణ సామగ్రిని తరలిస్తున్న 5, నిర్మాణ వ్యర్థాలు తరలిస్తున్న 16 వాహనాలను సీజ్ చేశారు. మదీనాగూడ నుంచి బండ్లగూడ, లింగంపల్లి నుంచి పటాన్‌చెరువు, ఐకియా నుంచి గోల్‌రెడ్డి తండా, గచ్చిబౌలి నుంచి గోల్‌రెడ్డి తండా, షేక్‌పేట నుంచి కాళీ మందిర్, హిమాయత్‌నగర్, మాసబ్‌ట్యాంక్ నుంచి రాజేంద్రనగర్ మార్గాల్లో నిఘా పెట్టిన ఈవీడీఎం విభాగం.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ వ్యర్థాలు, సామగ్రిని తరలిస్తున్న వాహనాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకున్నారు. అనుమతి లేకుండా భవన నిర్మాణ వ్యర్థాలను తరలించే వాహనాలకు మొదటిసారి తప్పిదం చేస్తే రూ. 25వేలు , రెండోసారి రూ.50వేలు, మూడోసారి పట్టుబడితే రూ.లక్ష జరిమానా విధిస్తున్నట్లు ఈవీడీఎం డైరెక్టర్ ఎన్.ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

రైలులో మరిచిపోయిన బంగారు, వెండి ఆభరణాలను తిరిగి ప్రయాణికుడికి అందజేస్తున్న రైల్వే ఎస్ఐ రమేశ్, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, తదితరులు

రైల్లో మరిచిపోయిన సూట్‌కేస్ అప్పగింత

మారేడ్‌పల్లి, జనవరి 14: రైల్లో ఓ ప్రయాణికుడు తన సూట్‌కేసును మరిచిపోయాడు. ఆ సూట్‌కేసును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రయాణికుడు శుక్రవారం స్టేషన్‌కు రావడంతో తిరిగి అతడికి అప్పగించారు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... నాగోల్ ప్రాంతానికి చెందిన వాసుదేవ్ యోగా మాస్టర్‌గా పని చేస్తున్నాడు. రాజస్థాన్ నుంచి ఇస్సార్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. వాసుదేవ్ రైలు దిగి.. ఇంటికి వెళ్లిపోయాడు. ఇంటికి వెళ్లిన తర్వాత సూట్‌కేస్ గుర్తు కొచ్చింది. రైలులో మరిచిపోయిన సూట్‌కేసులో బంగారు, వెండి విగ్రహాలు, ఇతర ఆభరణాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. రైలు స్టేషన్‌కు చేరుకోగానే రైల్వే పారిశుధ్య కార్మికులు రైలును శుభ్రం చేస్తుండగా ఓ బోగీలో సూట్‌కేస్ కనిపించింది. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసు సిబ్బంది ఆ సూట్‌కేసును స్వాధీనం చేసుకున్నారు. కొద్ది సేపటి తర్వాత బాధితుడు వాసుదేవ్ సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌కు చేరుకొని అక్కడి పోలీసులను సంప్రదించాడు. వివరాలు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆ సూట్‌కేసును వాసుదేవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ్ ఎస్ఐ రమేశ్, సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

భగవతి దీక్షలో చేరిన కాజల్ జీ పిట్లియా

మహావీర్ త్యాగమార్గాన్ని ఎంచుకోవడం ఎంతో గర్వకారణం

కవాడిగూడ, జనవరి 14: ముముక్షు కాజల్ జీ పిట్లియా భగవాన్ మహావీర్ త్యాగమార్గాన్ని ఎంచుకోవడం ఎంతో గర్వకారణమని శ్రీ సాధుమార్గి జైన్ సంఘ్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు వికాస్ పిట్లియా, విజయ్ మునోత్ పేర్కొన్నారు. ఈ నెల 22న మధ్యప్రదేశ్‌లోని జావద్‌లో భగవత్ దీక్ష తీసుకోబోతున్న కాజల్ జీ పిట్లియాకు ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని భాగ్యనగర్ గోషాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆచార్య భగవంత్ 10008 శ్రీ రాంలాల్‌జీ మహారాజ సాహెబ్ శిష్యులు శషన్ దీపక్ శ్రీ విదేహమునీజీ మహారాజ్ సాహెబ్, శ్రీ ఉత్తమమాష్మునీజీ మహారాజ్ సాహెబ్ సమక్షంలో ముముక్షు కాజల్ జీ పిట్లియా ఆధ్యాత్మిక సాధన జీవితాన్ని స్వీకరించబోతున్న విషయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్, పంకజ్, భరత్, వికాస్, విజయ్, వినోద్, రేఖ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

భారత్‌ను విమర్శించే హక్కు ఏ దేశానికి లేదు..

హిమాయత్‌నగర్, జనవరి 14: భారత్‌పై మాల్దీవుల మంత్రులు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గగన్ విహారి టూర్స్ అండ్ ట్రావెల్ సంస్థ ఫౌండర్ అజయ్‌కుమార్ తెలిపారు. పర్యాటకులు మాల్దీవ్స్‌ను బాయ్‌కట్ చేయాలని కోరుతూ ఆదివారం నారాయణగూడలోని సంస్థ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే విధంగా మాల్దీవుల మంత్రులు వ్యవహరిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదని, మాల్దీవుల పర్యాటక సంస్థలతో తాము రూపొందించుకున్న పలు ప్యాకేజీలను రద్దు చేసుకున్నట్లు తెలిపారు. విదేశీ విహార యాత్రలకు వెళ్లాలనుకునే వారికి స్వాభిమాన్ భారత్ పేరుతో విమాన టికెట్స్, హోటల్స్ బుకింగ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా పలు దేశాలకు సంబంధించిన టూరిజం వీసాలను అందించడం, జనరల్ ప్యాకేజీలతో పాటు సకల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. మరిన్ని ట్రావెల్ సంస్థలు మాల్దీవుల మంత్రులకు తగిన గుణపాఠం చెప్పి, దేశీయ విహార యాత్రలు, పర్యాటక ప్రదేశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కీర్తన, హమీదా, శ్రీకాంత్, హెన్రీ పిళ్లై, సయ్యద్ పాల్గొన్నారు.

నారాయణగూడలోని కార్యాలయంలో నిరసన తెలుపుతున్న సంస్థ ప్రతినిధులు

ఠాణా వద్ద నిలిపిన కారులోని బ్యాగ్ చోరీ

పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి

వెంగళరావునగర్, జనవరి 14: ఠాణా వద్దే దొంగలు రెచ్చిపోయారు. పోలీసు స్టేషన్ వద్ద పార్కింగ్ చేసిన కారులోని హ్యాండ్ బ్యాగ్‌ను దొంగలు అపహరించుకెళ్లారు. ఆ హ్యాండ్ బ్యాగులో బంగారు ఉంగరాలు, ఐప్యాడ్స్ ఉండటంతో బాధిత యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు.. మధురానగర్ నివాసి సరస్వతి టెక్స్‌టైల్స్ వ్యాపారి. ఈ నెల 9వ తేదీన ఓ చీటింగ్ కేసుకు సంబంధించిన విషయంపై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసు మధురానగర్ పీఎస్‌కు బదిలీ అయినట్టు తెలుసుకుని.. ఆ కేసు విషయమై మధురానగర్ పోలీసులను కలిసేందుకు శనివారం మధ్యాహ్నం ఆమె తన స్నేహితుడు కళ్యాణ్‌తో కలిసి కారులో వచ్చారు. మధురానగర్ పోలీసు స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన వారు కారును పార్కింగ్ చేసి.. పోలీసుస్టేషన్‌లోనికి వెళ్లారు. కొద్ది సేపటి తర్వాత వచ్చి చూడగా.. కారు డోర్ కొద్దిగా తెరిచి ఉంది. కారు డ్రైవింగ్ పక్క సీట్లో ఉంచిన బాధితురాలి హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదు. ఆ బ్యాగ్‌లోని 2 ఐప్యాడ్స్, 14 గ్రాముల బరువైన 5 ఉంగరాలు చోరీకి గురైనట్లు గ్రహించిన బాధితురాలు.. లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి బెదిరింపు కాల్స్

శోభయాత్ర తీస్తే చంపేస్తామంటూ హెచ్చరికలు

అబిడ్స్, జనవరి 14 : గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి అరబ్ దేశాల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ సంవత్సరం శ్రీరామ నవమి శోభయాత్ర తీస్తే చంపేస్తామంటూ హెచ్చరించారు. గతంలో అరబ్ దేశాల నుంచి పలుమార్లు ఎమ్మెల్యే రాజాసింగ్‌ను చంపేస్తామంటూ బెదిరించారు. శ్రీరామ నవమి రోజున శోభయాత్ర తీయవద్దంటూ 7199942827, 4223532270 ఫోన్ నంబర్ల నుంచి చంపేస్తామని బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. అయోధ్యలో ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో తాజా బెదిరింపులకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నది. గతంలో వచ్చిన బెదిరింపులపై రాష్ట్ర డీజీపీకి, పోలీసు కమిషనర్‌కు, మంగళ్‌హాట్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా.. తనను బెదిరించిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాజాసింగ్ గతంలో పలుమార్లు పేర్కొన్నారు. తాజా బెదిరింపుపై స్థానిక మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్‌ను వివరణ కోరగా.. తనకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఫిర్యాదు చేయలేదని, ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

సురారంలో మహిళ మృతదేహం

దుండిగల్, జనవరి14: గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహాన్ని సురారం పోలీసులు గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సూరారం పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. సూరారం శివాలయనగర్ శ్రీదుర్గా భవానీ అమ్మవారి ఆలయం వెనుకాల ఉన్న చెట్లపొదల్లో సుమారు 50 ఏండ్ల వయసున్న గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో వారం రోజుల కిందటే మరణించి ఉంటుందని భావిస్తున్నారు. మృతురాలు చిత్తు కాగితాలు ఏరుకుంటూ కనిపించేదని స్థానికులు చెప్పారు. ఆమెపై లైంగికదాడి చేసి.. హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మాజీ ప్రియురాలిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 14: మాజీ ప్రియురాలిని వెంటపడి వేధిస్తుండటంతోపాటు దాడికి పాల్పడ్డ వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్న యువతి(27)కి.. అదే ప్రాంతంలో ఉండే యాసిన్ భాషా షేక్ అనే వ్యక్తితో మూడేండ్ల కిందట ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. అయితే, భాషాకు అంతకుముందే పెండ్లి కావడంతో పాటు ఇతర యువతులతో కూడా సంబంధాలు ఉన్నాయనే విషయం ఆ యువతికి తెలిసింది. దీంతో అతడితో బ్రేకప్ చెప్పింది. అయినా.. అతడు ఆమె వెంటపడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పెళ్లి చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ బ్లూ మెయిల్ చేస్తున్నాడు. ఇదే క్రమంలో ఆమె ఇంటికి వచ్చి చితకబాదాడు. భాషాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలు ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 354(డి), 323, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నకిలీ ఆధార్, పాన్ కార్డులతో బ్యాంకు ఖాతాలు

- పార్ట్ టైమ్ ఉద్యోగం పేరుతో మోసాలు
- ఇద్దరు సైబర్‌నేరగాళ్లు అరెస్టు

సిటీబ్యూరో, జనవరి 14 (నమస్తే తెలంగాణ): నకిలీ ఆధార్‌కార్డు, పాన్ కార్డులతో బ్యాంకు ఖాతాలు తెరిచి.. వాటిని సైబర్ చీటర్స్‌కు అందజేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ కథనం ప్రకారం.. హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్‌కు చెందిన హిమాన్షు, ప్రవీణ్.. ఢిల్లీకి చెందిన సైబర్‌నేరగాడు దేవేందర్ పంచాల్‌తో చేతులు కలిపారు. దేశ వ్యాప్తంగా అమాయకులను మోసం చేయడం ఒక ఎత్తయితే, మోసం చేసిన డబ్బులను బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం మరోఎత్తు. ఈ తతంగంలో సైబర్ నేరగాళ్లకు బినామీ పేర్లతో బ్యాంకు ఖాతాలు అవసరం ఉంటాయి. ఈ బ్యాంకు ఖాతాలను తెరిచే బాధ్యతలను హిమాన్షు, ప్రవీణ్ తీసుకున్నారు. ఫేక్ ఆధార్ కార్డు, పాన్ కార్డులు తయారీ చేసి.. వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి దేవేందర్ పంచాల్‌కు అందిస్తుంటారు. ఇదిలాఉండగా.. అమీర్‌పేటకు చెందిన బాధితురాలికి ఫోన్‌చేసి పార్ట్‌టైమ్ జాబ్ ఇస్తామంటూ సైబర్‌నేరగాళ్లు నమ్మించారు. పార్ట్ టైమ్ జాబ్ పేరుతో నమ్మించి.. ఆ తరువాత పెట్టుబడులు పెట్టిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా బాధితురాలికి ఫోన్‌చేసి రూ.4.75 లక్షలు మోసం చేశారు. సైబర్‌నేరగాళ్ల మోసంపై సీసీఎస్ సైబర్‌క్రైమ్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసి, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో ఢిల్లీ నుంచి మోసం జరిగినట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాలను పరిశీలించడంతో.. అవి నకిలీ ఆధార్, పాన్ కార్డు సహాయంతో హిమాన్షు, ప్రవీణ్ తెరిచినట్లు గుర్తించి, ఇద్దరిని అరెస్టు చేశారు. సైబర్ మోసానికి పాల్పడిన దేవేందర్ పంచాల్ పరారీలో ఉన్నాడు.

అధ్వాన్నంగా ఇండిగో విమాన సేవలు

సిటీబ్యూరో, జనవరి 14 (నమస్తే తెలంగాణ): ఇండిగో విమాన సేవలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఓ వ్యక్తి తన చేదు అనుభవాన్ని పంచుకున్నారు. తాను కొల్‌కత్తా నుంచి రాత్రి 10 గంటలకు బయలుదేరి.. ఉదయం 4.41 గంటలకు బెంగళూరుకు చేరుకోవాలి. అయితే, ఆరుసార్లు విమానం ఆలస్యం కావడంతో ఏడు గంటల ఆలస్యం అయినట్లు పేర్కొన్నారు. ఇండిగోతో తాను ఎదుర్కొన్న ప్రయాణ ఇబ్బందులను సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ప్రయాణికుల సమయాన్ని, డబ్బును ఇలా వృథా చేస్తున్నారని డీడీ మండిపడ్డారు. ఈ అనుభవంతో మరోసారి సదరు సంస్థ విమానంలో ప్రయాణించనని చెప్పారు. జీవితంలో అత్యంత దారుణమైన సంఘటనగా ఆయన అభివర్ణించారు.

కారుకులపై చట్టపరమైన చర్యలు

మల్కాజిగిరి, జనవరి 14: ఫుడ్ పాయిజనింగ్‌కు కారుకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అల్వాల్ లోతుకుంటలోని గ్రిల్ హౌజ్ రెస్టారెంట్‌లో శనివారం రాత్రి శావర్మతిని వాంతులు, విరోచనాలతో ఫైవేటు దవాఖానలో చేరి చికిత్స పొందుతున్న ముగ్గురిని ఆదివారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రిల్ హౌజ్ రెస్టారెంట్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో తనిఖీలు చేయిస్తామని, శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపిస్తామని అన్నారు. ఆ రెస్టారెంట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాధితులకు అండగా ఉంటామన్నారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు డాక్టర్లు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌కు ఫోన్‌చేసి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం
★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775.
NT-319218

BORE WELLS
★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999.
NT-313874

WATER PROOFING
★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-319170

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్
★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898.
NT-319236

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-319651

OLD AGE HOME
★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699.
NT-319227

INVESTMENT
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899.
NT-319186

LIC AGENCY
★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తిగల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అవసరం ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699.
NT-319310

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786.
NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666.
NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899.
NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567.
NT-313196

సంక్రాంతి బంపర్ ఆఫర్
ఫ్రీ! ఫ్రీ! 10 గ్రా॥ గోల్డ్ ప్రతిప్లాటు బుకింగ్‌పై
గజం : రూ.4999/-
యాదాద్రి పుణ్యక్షేత్రానికి అతి సమీపంలో ఓపెన్ ప్లాట్లు కలవు
ఉత్సాహవంతులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలికాలర్స్ కావలెను
జీతం + కమీషన్ + అలవెన్స్
9014297729

PLOT FOR SALE
★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open plots కలవు and Shadnagar, Medchal, Chegunta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442.
NT-320379

LAND FOR SALE
★Chance Properties for Sale in Vikas Venture indresham Patancheru. Cell: 9110578569
NT-319467

TO-LET
★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ పంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000.
NT-319405

WANTED
jobs Apply Now!
★JB Infra Projects Looking for Mktg. Team Leaders (M/F), GM's, AGM's & Lady Telecallers. Pref: Retd., LIC. Salary + Inc. 8522063345.
NT-319013

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948.
NT-313197

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799.
NT-319244

★Rose అనే స్వచ్ఛంద సంస్థలో TI ప్రాజెక్టులో పని చేయుటకు M&E CUM అకౌంటెంట్ కమ్ డాటా ఎంట్రీ కావలెను. శాలరీ: 16,000/-, Qly: B.Com. with కంప్యూటర్ నాలెడ్జ్. ఆసక్తి కలవారు సంప్ర: 9291478045.
NT-313873

LOST
★I, Tadepalli Srinivasa Purushottama Rao S/o Tadepalli Sathyanarayana Murthy, R/o Plot No 26, Phase1, L N R Colony, Dammaiguda, Hyderabad-83, lost my Original Sale Deed No 5924/1990, registered in SRO Anantapur, while shifting the house. The finder may please call 8179508265
NT-08229

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (18% GST Inclusive) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
ఎల్బీనగర్ : 9182777126, మలక్‌పేట : 9182777805, చార్మినార్ : 9182777202, ఉప్పల్ : 9182777806, బి.ఎన్.రెడ్డి నగర్ : 9182777204, కూకట్‌పల్లి : 9182777125, ఎ.ఎస్.రావు నగర్ : 9182777209, మూసాపేట్ : 9182777205